## 24వ అధ్యాయం

## ٢٤ - بَابُ تَغْلِيظِ عُقُوبَةِ مَنْ أَمَرَ بِمَعْرُوفٍ أَوْ نَهَى عَنْ مُنكَرٍ وَخَالَفَ قَوْلُهُ فِعْلَهُ

# మంచిని గురించి ఆదేశిస్తూ, చెడునుండి వారిస్తూ తాను మాత్రం దానికి విరుద్ధంగా చేసేవాడికి ఎదురయ్యే కఠిన పర్యవసానం గురించి.....

قال الله تعالى: ﴿ أَتَأْمُرُونَ ٱلنَّاسَ بِٱلْبِرِّ وَتَنسَوْنَ أَنفُسَكُمْ وَأَنتُمْ تَتْلُونَ ٱلْكِتَٰبَ ۚ أَفَلَا تَعْقِلُونَ ﴾ [البقرة: ٤٤] وقال تعالى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لِمَ تَقُولُونَ مَا لَا تَفْعَلُونَ ۝ كَبُرَ مَقْتًا عِندَ ٱللَّهِ أَن تَقُولُوا۟ مَا لَا تَفْعَلُونَ ﴾ [الصف: ٢، ٣] وقال تعالى إخباراً عن شعيب ﷺ: ﴿ وَمَآ أُرِيدُ أَنْ أُخَالِفَكُمْ إِلَىٰ مَآ أَنْهَىٰكُمْ عَنْهُ ﴾ [هود: ٨٨].

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు :

"సన్మార్గాన్ని అవలంబించండి అని మీరు ఇతరులకైతే ఉపదేశిస్తారు - కాని మిమ్మల్ని మీరు మరచిపోతారేమిటి? మరి చూడబోతే మీరు గ్రంథపారాయణం చేస్తారు. అయినా మీరు బుద్ధిని బొత్తిగా ఉపయోగించరేమిటి?" (అల్ బఖర : 44)

మరొకచోట ఇలా అంటున్నాడు :

"విశ్వాసులారా! మీరు చేయని విషయాన్ని చేస్తాము అని చెబుతారెందుకు? మీరు చేయని దానిని చేస్తాము అని చెప్పటం అల్లాహ్ దృష్టిలో అత్యంత అప్రియమైన విషయం." (అస్ సఫ్ : 2,3)

ఇంకొకచోట షుఐబ్ - అలైహి - అన్నమాటను ప్రస్తావించాడు:

"(షుఐబ్ ఇలా అన్నాడు) ఏ విషయాల నుండి నేను మిమ్మల్ని వారిస్తున్నానో వాటిని నేనే స్వయంగా చేయటాన్ని నేను సుతరామూ యిష్టపడను." (హూద్ : 88)

٢٠٠ - وعن أبي زيدٍ أُسَامَةَ بنِ زيدِ بن حَارِثَةَ، رضي الله عنهما قال:

200. దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ జైద్ ఉసామా బిన్ జైద్ బిన్ హారిసా

سَمِعْتُ رسولَ الله ﷺ، يقُولُ: «يُؤْتَى بالرَّجُلِ يَوْمَ الْقِيَامَةِ فَيُلْقَى في النَّار، فَتَنْدَلِقُ أَقْتَابُ بَطْنِهِ، فَيَدُورُ بِهَا كَمَا يَدُورُ الحِمَارُ في الرَّحَا، فَيَجْتَمِعُ إِلَيْهِ أَهْلُ النَّار فَيَقُولُونَ: يَا فُلانُ! مَا لكَ؟ أَلَمْ تَكُ تَأْمُرُ بِالمَعْرُوفِ وَتَنْهى عَنِ الْمُنْكَرِ؟ فَيَقُولُ: بَلَى، كُنْتُ آمُرُ بِالمَعْرُوفِ وَلا آتِيه، وَأَنْهَى عَنِ المُنْكَرِ وَآتِيهِ» متفق عليه.

قولُهُ: «تَنْدلِقُ» هُوَ بالدَّالِ المهملةِ، ومَعْنَاهُ تَخْرُجُ. وَ«الأَقْتَابُ» الأَمْعَاءُ، وَاحِدُهَا قِتْبٌ.

(రజి) తెలియజేశారు: "ప్రళయదినాన ఒక వ్యక్తిని తీసుకొచ్చి అగ్ని (నరకం)లో పడవేయటం జరుగుతుంది. దాంతో అతని పేగులు (కడుపులో నుండి) బయటికి వచ్చి పడతాయి. అతనా ప్రేగుల్ని పట్టుకొని గానుగ గాడిదలా (నరకంలో అటూ ఇటూ) తిరుగుతూ ఉంటాడు. ఇతర నరకవాసులు అతని వద్దకు చేరి, "అయ్యో! మీరేం పాపం చేశారని ఇక్కడున్నారు? మీరైతే మంచి పనులు చేయమని ప్రబోధిస్తూ, చెడు పనులు చేయవద్దని వారిస్తూ ఉండే వారు కదా!" అని అడుగుతారు. దానికి అతను, "నిజమే, నేను మంచిని గురించి ఆజ్ఞాపించిన మాట వాస్తవమే. కాని నేను మాత్రం మంచి పనులు చేసేవాణ్ణి కాదు. ఇతరులను చెడునుండి వారిస్తూ నేను స్వయంగా దానికి పాల్పడేవాణ్ణి" అని చెప్తాడు. (బుఖారీ - ముస్లిం)

'తందలిఖు' అంటే బయటికి వస్తాయి అని అర్థం. 'అఖ్‌తాబ్' అంటే ప్రేగులు. 'ఖిత్‌బున్' ఏకవచనం.

*(సహీహ్ బుఖారీలోని సృష్టి ఆరంభ ప్రకరణంలోనూ, సహీహ్ ముస్లింలోని ఐహిక అనాసక్తత ప్రకరణంలోనూ ఈ హదీసు వచ్చింది.)*

## ముఖ్యాంశాలు

వేదికలపై నించొని ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను ఉగ్రూతలూగిస్తూ, వ్యక్తిగత జీవితంలో మాత్రం దానికి విరుద్ధమైన పనులుచేసే పండితులకు, సత్య సందేశ ప్రదాతలకూ ఈ హదీసు కనువిప్పు కావాలి. అలాగే ఇతరుల ముందు నీతి సూత్రాలు వల్లిస్తూ తమల్ని తాము మరచిపోయే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పీఠాధిపతులకు, మత, రాజకీయ నాయకులకు కూడా ఈ హదీసులో హెచ్చరిక ఉంది.